www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 278 | మంగళవారం | 11- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## విరాట్ కోహ్లీ ఇకపై వన్డేలు ఆడడా?



8

## హెూలీకి ముందే తీపి కబురు




తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పనుంది. ఈ ఏడాది హెూలీ పండగ లోపు కేంద్ర క్యాబినెట్ వారికి తీపి కబురు చెప్పను ంది. మార్చి 14న జరిగే హెూలీ పండ గకు ముందే ఉద్యోగులు, పెన్షనర్లకు 2




# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం

- మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేత
- తెలంగాణలో 5, ఆంధ్రప్రదేశ్‌లో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

తొలిఅడుగు డెస్క్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించేశాయి. నేటితో నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అవడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇక తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఇందు లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగ్గె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. 2

## బాంబు బెదిరింపు కలకలం




తొలిఅడుగు, ముంబై నుండి 320 మంది ప్రయాణీకులతో న్యూయార్క్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానంలో సోమవారం ఉదయం బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. గాల్లో ఉండగానే బాంబు బెదిరింపులు రావడంతో వెంటనే 2

## పుస్తకాల మోతకు గుడ్‌బై



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల మోత తగ్గించేందుకు విద్యాశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని అమలు చేయనుంది. దీంతో ఒకటో తరగతి 2

## అమృత ప్రణయ్ కేసు తీర్పు!

# కోర్టు వద్ద ఉద్రిక్తత

ఏ2కు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష



తొలిఅడుగు, హైదరాబాద్ : 2018లో సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో ఈ రోజు నల్గొండ కోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏ2కు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది కోర్టు. ఈ క్రమంలో కోర్టు ఆవరణలో అమృత బాబాయ్ శ్రవణ్ కుటుంబ 2

## రైల్వే శాఖ సంచలన నిర్ణయం



టికెట్ కన్ఫర్మ్ కాకుంటే స్టేషన్‌లోకి నో ఎంట్రీ..!

తొలిఅడుగు, న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 60 రైల్వే స్టేషన్లలో విమానాశ్రయం లాంటి భద్రత, జనసమూహ నియంత్రణ ఏ ర్పాట్లు కల్పించాలని నిర్ణయం 2

## 12న అసెంబ్లీకి కేసీఆర్



- కేసీఆర్ ప్రసంగం కోసం ఎదురు చూసే వారికి ఇది శుభవార్తే
- మీడియాతో కేటీఆర్ సంచలన కామెంట్స్

తొలిఅడుగు, హైదరాబాద్ : అసెంబ్లీలో కేసీఆర్ ప్రసంగం కోసం ఎదురు చూసే వారికి శుభవార్తే ఇది. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవు తారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున గవర్నర్ ప్రసంగానికి కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. బడ్జెట్ ప్రసంగం లోనూ కేసీఆర్ పాల్గొంటారని కేటీఆర్ వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామి నేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చా ట్‌లో పాల్గొన్నారు. మార్చి 12 నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ చెప్పారు. ఆ తర్వాత 2

## అవినీతి విషయంలో సహించేది లేదు



తొలిఅడుగు, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు, కార్యక్రమాల నిర్వహణపై ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో సోమవారం సమీక్ష నిర్వించారు. వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో సమీక్ష జరిపారు. ప్రతి వారం నాలుగు శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారు. ప్రభుత్వ 2

## పెళ్లి విందుల్లో వాటర్ బాటిళ్ల వాడకం బ్యాన్



తొలిఅడుగు డెస్క్ : ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. అవస రం ఉన్నా లేకపోయినా కూడా ఈ ప్లాస్టిక్ బాటిల్స్‌ను వాడేస్తున్నారు. 2

## సాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు



తొలిఅడుగు, హైదరాబాద్ : సాగునీటిని సరఫరాలో ఇబ్బందులు రాకుం డా చూడాలని, చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపితో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నీటిపారుదలశాఖ, వ్యవసాయ, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేసి పంట ల సాగులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు ఎండిపోకుం డా చూడాలన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడు తూ, దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు కాల్వల్లో మోటార్లు ఏర్పాటుచేసుకున్నారన్నారు. దీంతో దిగువకు నీరు వెళ్లడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బాంబు బెదిరింపు కలకలం

అప్రమత్తమైన విమాన సిబ్బంది అప్పటికప్పుడే తిరిగి వెనక్కి పయనమయ్యారు.బాంబు అమర్చినట్లు సమాచారం అందగానే విమానాన్ని వెనక్కి మళ్లించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. విమాన సిబ్బంది, ప్రయాణీకులు క్షేమంగా ముంబైలో ల్యాండ్ అయినట్లు సమాచారం. బాంబు బెదిరింపులపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేపట్టాయి. ఈరోజు మార్చి 10 2025న ముంబై నుంచి న్యూయార్క్ వెళుతున్న 119 విమానంలో దారి మధ్యలో భద్రతా ముప్పు ఉన్నట్లు గుర్తించాం.ప్రోటోకాల్ పూర్తయ్యాక విమానంలో ఉన్న వారందరి భద్రత దృష్ట్యా విమానం ముంబైకి తిరిగి వచ్చింది" అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. జాతీయ మీడియా ప్రకారం, విమానంలోని టాయిలెట్‌లో కనుగొన్న నోట్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చిందని తెలుస్తోంది.బోయింగ్ 777-300 విమానంలో 19 మంది సిబ్బందితో సహా 322 మంది ఉన్నారని అధికారిక వర్గాలు తెలిపాయి.భద్రతా సంస్థలు చేపట్టిన తనిఖీలు, దర్యాప్తుకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.స్థానిక సమయం ప్రకారం ఉదయం 10:25 గంటలకు విమానం ముంబైలో సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపింది. మార్చి 11న ఉదయం 5 గంటలకు ఈ విమానాన్ని తిరిగి నడపేలా షెడ్యూల్ చేశారు.

# రైల్వే శాఖ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

తీసుకుంది రైల్వే. ఇప్పుడు రైలు వచ్చిన తర్వాత ప్రయాణికులను ప్లాట్‌ఫారమ్‌పైకి వెళ్లడానికి అనుమతిస్తారు. రైల్వే బోర్డు ప్రకారం.. యాక్సెస్ కంట్రోల్ ఎంట్రీ సిస్టమ్ అమలు చేయనున్నారు. కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత జనరల్, వెయిటింగ్ టికెట్ ఉన్నవారు స్టేషన్‌లోకి ప్రవేశించలేరు. కన్ఫర్మ్ టికెట్ ఉన్నవారిని మాత్రమే స్టేషన్‌లోకి వెళ్లేందుకు అనుమతి ఉంటుంది. ఈ విధానం దేశవ్యాప్తంగా 60 ప్రధాన రైల్వే స్టేషన్లలో అమలు చేయనున్నారు. రద్దీని నివారించడం, ప్రయాణికుల భద్రతను పెంచడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టింది. ఈ విధానం త్వరలో ప్రధాన నగరాల్లోని కీలక రైల్వే స్టేషన్లలో అమలు కానుంది. భారతీయ రైల్వే స్టేషన్లలో తరచుగా రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సెలవులు, పండుగల సమయాల్లో చాలా మంది బంధువులను దింపడానికి లేదా రిసీవ్ చేసుకునేందుకు వస్తారు. ఈ కొత్త నియమం అనవసరమైన రద్దీని తగ్గించి, ప్రయాణికుల కదలికను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ (ముంబై), హౌరా జంక్షన్ (కోల్‌కతా), చెన్నై సెంట్రల్ (చెన్నై), బెంగళూరు సిటీ రైల్వే స్టేషన్ (బెంగళూరు) సహా 60 అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఈ విధానాన్ని అమలు చేయనుంది,

# పుస్తకాల మోతకు గుడ్‌బై..

నుంచి తొమ్మిదో తరగత వరకు విద్యార్థులందరికీ సెమిస్టర్ల వారీగా పాఠ్యపుస్తకాలు అందించనుంది. మొదటి సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను బడులు తెరిచిన తర్వాత జూన్‌లో ఇస్తారు. మొదటి సెమిస్టర్ పూర్తయ్యాక రెండో సెమిస్టర్ పుస్తకాలు కూడా అందజేస్తారు. సెమిస్టర్ విధానం వల్ల ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు కేవలం రెండు పుస్తకాలే ఉంటాయి. ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లతో కలిపి మొత్తం ఆరు పుస్తకాలు ఇచ్చేవారు. విద్యాశాఖ తాజా నిర్ణయంతో తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్య పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా, వీటికి సంబంధించిన వర్క్‌బుక్‌లను మరొక పుస్తకంగా ఇవ్వాలనుకుంటున్నారు. ఈ రెండు పుస్తకాలు రెండు సెమిస్టర్లుగా విద్యార్థులకు అందిస్తారు. ఇక మూడు, నాలుగు, ఐదు తరగతులకు నాలుగు పాఠ్యపుస్తకాల చొప్పున అందిస్తారు. తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులను కలిపి ఒకటి, గణితం, ఈవీఎస్ కలిపి మరొకటి ఉంటుంది. ఇక వీటికి వర్క్‌బుక్‌లను మరో రెండు ఇస్తారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులకు పుస్తకాల మోత భారీగా తగ్గనుంది. అటు ఆరు నుంచి 9వ తరగతి వరకు కూడా విద్యార్థుల పాఠ్యపుస్తకాలను భారీగా తగ్గించారు. తెలుగు, ఆంగ్లం, హిందీలకు కలిపి ఒకే పుస్తకంగా రానుంది. మిగతావి మాత్రం సబ్జెక్టు వారీగా విడివిడిగా అందిస్తారు. అంతేకాకుండా అన్ని తరగతుల పుస్తకాల సైజు కూడా బాగా తగ్గింది. ముఖ్యంగా లాంగ్వేజ్ పుస్తకాలన్నీ ఒకే పుస్తకంగా రావడంతో బరువు చాలా వరకు తగ్గింది.

# అవినీతి విషయంలో సహించేది లేదు

సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడం ప్రధాన లక్ష్యమని సూచించారు. ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖల్లో సేవలపై వచ్చిన రిపోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పదే పదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ



శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అధికారులను ఆదేశించారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని...దాన్ని పూర్తిగా నివారించాల్సిందేనని సీఎం వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో జరిగిన రివ్యూ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రి అనగాని సత్యప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# హెూలీకి ముందే తీపి కబురు




డియర్‌నెస్ అలవెన్స్(డీఏ), డియర్‌నెస్ రిలీఫ్(డీఆర్)ని పెంచుతూ ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్రం ఒకవేళ డీఏ, డీఆర్‌లు పెంచితే ఏకంగా 1.2 కోట్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుంది. డిసెంబర్ 2024కి సంబంధించిన డేటా ప్రకారం ఈ ఏడాది డీఏలో 2 శాతం పెరుగుదల ఉంటుందని తెలుస్తోంది. అయితే తుది నిర్ణయం మాత్రం ప్రధాని నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ చేతుల్లోనే ఉంటుంది.

ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఓసారి అంటే జనవరి, జులై నెలల్లో రెండుసార్లు డీఏ, డీఆర్?ను సవరిస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేస్తుంటుంది. అదే విధంగా ఈ ఏడాదీ ఆ ట్రెండ్ కొనసాగుతుందని ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్నారు. కాగా, జనవరి నుంచి చేసే డీఏ, డీఆర్ సవరణలను మార్చిలో, జులైకి సంబంధించి అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రకటనలు చేస్తుంటారు. వీటి కోసం లబ్ధిదారులు వెయ్యి కళ్లతో ఆశగా ఎదురుచూస్తుంటారు. అయితే ఈసారి మార్చి 5న న్యూఢిల్లీలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో డీఏ పెంపుపై ఎలాంటి చర్చ జరగలేదు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లలో ఉత్కంఠ నెలకొంది. కాగా, చివరి డీఏ పెరుగుదల జులై 2024లో 50 శాతం నుంచి 53 శాతానికి పెంచబడింది. మార్చి 7, 2024న జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో డీఏను 46 నుంచి 50 శాతానికి పెంచారు. ఇది హెూలీకి కొద్ది రోజుల ముందు మార్చి 25, 2024న అధికారికంగా ప్రకటించారు. అలాగే ప్రభుత్వం 7వ పే కమిషన్ కింద అక్టోబర్ 16, 2024న డీఏ, డీఆర్?ను మరోసారి పెంచింది కేంద్రం. ఈసారి 3 శాతం పెంచి ఏకంగా 53 శాతానికి తీసుకెళ్లింది. దీన్ని జులై 1, 2024 నుంచి అమలు చేశారు. దీంతో ఈసారీ భారీగానే పెంచుతారనే అంతా భావిస్తున్నారు.

అయితే జనవరి 2025లో కేంద్రం 8వ వేతన సంఘం కోసం ప్రణాళికలను ప్రకటించింది. ఇది వచ్చే ఏడాది నాటికి అమలులోకి వస్తుంది. ఒకవేళ 8వ వేతన సంఘం అమలులోకి వస్తే ఉద్యోగుల జీతాలు, పెన్షన్లలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని అంతా భావిస్తున్నారు. వారి ఆదాయం భారీగా పెరిగే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అయితే 8వ పే కమిషన్ అమల్లోకి వస్తే ఇప్పటికే ఉన్న అలవెన్సులు రద్దై కొత్తవి ప్రవేశపెట్టవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

# పెళ్లి విందుల్లో వాటర్ బాటిళ్ల వాడకం బ్యాన్

మొదటిపేజీ తరువాయి

గతంలో ఒక లీటర్ బాటిల్స్ వచ్చేవి, ఇప్పుడు హాఫ్ లీటర్, అంతకంటే చిన్న చిన్న బాటిల్స్ కూడా వస్తున్నాయి. ఆ బాటిల్‌తో నీళ్లు తాగితే ఒక్క గుక్కకే అయిపోతాయి. అయినా కూడా వాటిని ఫ్యాషన్‌గా వాడుతున్నారు. అంతేందుకు విందు సమయాల్లో ప్రతి మనిషికి ఒక బాటిల్ చెప్పున పెడుతున్నారు. దీంతో ఈ ప్లాస్టిక్ బాటిల్స్ వినియోగం పెరిగిపోయి.. ఆ తర్వాత పర్యావరణానికి నష్టం కలుగుతోంది. అయితే తాజాగా పెళ్లిళ్లు, ఫంక్షన్స్లో ఈ ప్లాస్టిక్ బాటిల్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తూ, వాటితే కఠిన చర్యలు తీసుకోవాలని కేరళా హైకోర్టు పేర్కొన్నారు. చిన్న ప్లాస్టిక్ బాటిళ్లు హాని కలిగిస్తున్నాయని, అధికారిక కార్యక్రమాలలో ప్లాస్టిక్ పదార్థాలను ఉపయోగించరాదని కూడా కోర్టు స్పష్టం చేసింది. రీసైకిల్‌కి పనికిరాని ప్లాస్టిక్‌ను తొలగించడానికి కఠినమైన చర్యలు అవసరమని కోర్టు అభిప్రాయపడింది. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై నిషేధాన్ని ఆచరణాత్మకంగా ఎలా అమలు చేయవచ్చు? అని కోర్టు ప్రశ్నించింది. 2016 ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలకు సంబంధించిన అంశాలపై కోర్టు సుమోటో కేసును విచారిస్తోంది. కొండ ప్రాంతాల్లో ప్లాస్టిక్‌ను నిషేధించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాల్లో ప్లాస్టిక్‌ను ఉపయోగించాలంటే లైసెన్స్ అవసరమని కూడా ప్రభుత్వం పేర్కొంది. ఈ లైసెన్స్‌లను జారీ చేసే అధికారం స్థానిక స్వపరిపాలన సంస్థలకు ఉంది. వివాహ విందులలో అర లీటర్ నీటి సీసాలు వాడటంపై నిషేధం ఉంది అని స్థానిక స్వపరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శి అన్నారు. రైల్వే ట్రాక్‌లను చెత్త లేకుండా ఉంచాల్సిన బాధ్యత రైల్వేలకు ఉందని కోర్టు స్పష్టం చేసింది. రైల్వేలు ట్రాక్‌లపై చెత్త వేయడానికి అనుమతి ఇవ్వకూడదని, చెత్తను పూర్తిగా తొలగించాలని హైకోర్టు రైల్వే అధికారులను ఆదేశించింది.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది.

తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. మంత్రులు కందుల దుర్గేష్ ,సత్య కుమార్ యాదవ్, పల్లా శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక రేపు నామినేషన్లను పరిశీలించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

– తెలంగాణలో: తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు.

ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎమ్మెల్యేల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎమ్మెల్యే సంతకం లేకుండా నామినేషన్ దాఖలు చేశారు. రేపు (మంగళవారం) నామినేషన్ల పరిశీలించనున్న అధకారులు.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

# అమృత ప్రణయ్ కేసు తీర్పు! కోర్టు వద్ద ఉద్రిక్తత

సభ్యుల ఆందోళనకు దిగారు. ప్రణయ్ హత్య కేసులో అమృత బాబాయ్ అయిన శ్రవణ్‌కు జీవిత ఖైదు విధించారు. ఈ కేసులో ఆయన ఏ6 గా ఉన్నారు. అయితే అమృత వల్లనే ఇదంతా జరిగిందని శ్రవణ్ కుటుంబ సభ్యుల ఆరోపించారు. మా నాన్న ఏం తప్పు చేయలేదని, పోలీసులు తెల్లకాగితం సంతకం చేయించుకొని తప్పు ఒప్పుకున్నట్లు కేసు నమోదు చేశారని, అన్యాయంగా మా నాన్న శిక్ష విధించారంటూ శ్రవణ్ కూతురు కోర్టు ఆవరణలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు ఆమెను, ఆమె తల్లిని అక్కడి నుంచి పంపించేశారు. ఈ క్రమంలో శ్రవణ్ భార్య, కూతురు కన్నీరు మున్నీరుగా విలపించారు. శ్రవణ్‌కు జీవిత ఖైదు పడడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మరోవైపు కోర్టుకు రాని ప్రణయ్ తల్లిదండ్రులు, తీర్పు వెలువడిన నేపథ్యంలో ప్రణయ్ సమాధిని సందర్శించారు. ప్రణయ్ సమాధి వద్ద నివాళు లర్పించి, కన్నీటి పర్యంతం అయ్యారు.

# 12న అసెంబ్లీకి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు కేటీఆర్. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని ఆయన అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ చెప్పారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని అన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలోనే నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని అన్నారు.

# రాశి ఫలితాలు



మేషం : వ్యాపారస్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి. నిరుద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి ఆప్తుల నుండి ఆశించిన సహాయం అందుతుంది. ఉద్యోగమున పదోన్నతులు పెరుగుతాయి. అన్ని రంగాల వారికి అనుకూల వాతావరణం ఉంటుంది. చేపట్టిన పనులలో శ్రమకు తగిన ఫలితం పొందుతారు.

వృషభం : నూతన కార్యక్రమాలను ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఆలయ సందర్శనాలు చేసుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో కీలక సమాచారం అందుతుంది. నూతన వ్యాపార ప్రారంభానికి పెట్టుబడులు అందుతాయి. దీర్ఘకాలిక ఋణ సమస్యలు పరిష్కరించుకుంటారు.

మిథునం : ఉద్యోగస్థులకు స్థానచలనాలు తప్పవు. ఆకస్మికంగా ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. వృథా ఖర్చులు పెరుగుతాయి. చేపట్టిన పనుల్లో స్వల్ప అవాంతరాలు ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. కుటుంబమున అదనపు బాధ్యతలు కొంత చికాకు పరుస్తాయి.

కర్కాటకం : ముఖ్యమైన పనులలో ఆటంకాలుంటాయి. కుటుంబ పెద్దల ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపారమున ఊహించని సమస్యలు ఎదురవుతాయి. ఉద్యోగులకు పని ఒత్తిడి పెరుగుతుంది. కొన్ని వ్యవహారాలలో అధిక కష్టంతో అల్ప ఫలితం పొందుతారు. దూర ప్రయాణాలలో మార్గవరోధాలు కలుగుతాయి.

సింహం : మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. అనుకున్న సమయానికి అనుకున్న విధంగా పనులు పూర్తి చేస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగమున సమస్యలు తొలగి ఊరట చెందుతారు. సంఘంలో ప్రముఖులతో పరిచయాలు విస్తృతమౌతాయి. శుభ కార్యములకు ధనవ్యయం చేస్తారు.

కన్య : ఉద్యోగులకు ఇతరుల నుండి ఊహించని సమస్యలు కలుగుతాయి. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. బంధు వర్గంతో మాటపట్టింపులు ఉంటాయి. కుటుంబ వాతావరణం చికాకు పరుస్తుంది. ధనదాయ మార్గాలకు అవరోధాలు కలుగుతాయి. ఇంటా బయట విమర్శలు అధికమౌతాయి.

తుల : చేపట్టిన పనులలో అప్రయత్న కార్యసిద్ధి కలుగుతుంది. వ్యాపారమున నూతన పెట్టుబడులు అందుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు కొంత అనుకూలిస్తాయి. సమాజంలో ఉద్యోగమున సమస్యలు అధిగమించి ముందుకు సాగుతారు. గౌరవ మర్యాదలకు లోటుండదు మిత్రుల నుండి విలువైన వస్తువులు బహుమతులుగా పొందుతారు.

వృశ్చికం : నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి ఉద్యోగాలలో నూతన బాధ్యతలు చేపడతారు. అవసరానికి చేతిలో డబ్బు నిల్వ ఉండదు. నూతన ఋణ ప్రయత్నాలు కలసిరావు దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. గృహమున కొందరి ప్రవర్తన వలన శిరోబాధలు తప్పవు.


ధనస్సు : ఆర్థికంగా అనుకూలత కలుగుతుంది. కుటుంబ సభ్యులతో దైవదర్శనం చేసుకుంటారు. గృహమున చిన్ననాటి మిత్రులతో సంతోషంగా గడుపుతారు. వృత్తి వ్యాపారములలో నూతన ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఉద్యోగమున అనుకూల వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి.

మకరం : ఆప్తులు నుంచి ధన సహాయం అందుతుంది. ఆదాయ మార్గాలు విస్తృతమౌతాయి. చేపట్టిన పనులలో కార్యజయం కలుగుతుంది. వ్యాపారమున ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగస్థుల కలలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తారు. చిన్ననాటి మిత్రులతో విందు వినోదాది కార్యక్రమాలలో పాల్గొంటారు.

కుంభం : సన్నిహితుల నుండి ఊహించని సమస్యలు కలుగుతాయి. కుటుంబ సభ్యులతో చిన్నపాటి మాటపట్టింపులుంటాయి. వృత్తి వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులు అధికారుల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది. సోదరులతో ఆస్తి వివాదాలు చికాకు కలిగిస్తాయి. ఇతరుల నుండి ఋణ ఒత్తిడులు అధికమౌతాయి.

మీనం : ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు వలన తగిన విశ్రాంతి ఉండదు. చేపట్టిన పనుల్లో అవాంతరాలు కలుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది వృత్తి వ్యాపారాలలో మిశ్రమ ఫలితాలుంటాయి. దాయాదులతో స్థిరాస్తి ఒప్పందాలు వాయిదా పడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

# సామ్‌సంగ్ ఎస్23 ఫోన్‌పై బంపర్ ఆఫర్..



తొలిఅడుగు : భారతదేశంలో ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల వినియోగం బాగా పెరిగింది. ఇటీవల మంచి ఫీచర్స్‌తో వచ్చే ప్రీమియం స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో సామ్‌సంగ్‌కు సంబంధించిన ప్రీమియం స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎస్-23పై ఫ్లిప్‌కార్ట్‌లో బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేసే వారిని వారి బడ్జెట్ కొంత ఆలోచనల్లో పడేస్తుంది. ఇలాంటి వారు సామ్‌సంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్‌పై ఫ్లిప్‌కార్ట్ భారీ తగ్గింపును ప్రకటించింది. ఏకంగా ఈ ఫోన్‌పై రూ. 50,000 వరకు తగ్గింపు ఆఫర్ చేస్తున్నారు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్ అసలు ధర రూ.95,999గా ఉంది. ఈ ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో 56 శాతం భారీ తగ్గింపు తర్వాత కేవలం రూ.41,999కే లభిస్తుంది. అంటే దాదాపు సగం ధరకే ఈ ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. అలాగే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-23 256 జీబీ వేరియంట్ ఫోన్‌ను ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే 5 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నారు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కార్డులపై రూ. 750 వరకు అదనపు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. అలాగే మీరు మీ పాత స్మార్ట్‌ఫోన్‌ను మార్చుకున్నప్పుడు దాదాపు రూ.39,150 వరకు తగ్గింపు వస్తుంది. మీ పాత ఫోన్‌పై ఎక్స్ఛేంజ్ ఆఫర్ రూ.15,000 ఎక్స్ఛేంజ్ వాల్యూ కడితే ఈ ఫోన్‌ను కేవలం రూ.26,999కే పొందవచ్చు.

# మార్కెట్‌లో ఈవీ స్కూటర్ల జోరు..




తొలిఅడుగు : భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ప్రస్తుతం ఈవీ వాహనాల జోరు పెరిగింది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు ఈవీ స్కూటర్ల వెర్షన్లు రిలీజ్ చేస్తున్నాయి. అయితే విరివిగా దొరికే ఈ స్కూటర్స్‌లో ఏ స్కూటర్ ఎంచుకోవాలనే అనుమానం అందరికీ ఉంటుంది. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీ2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫైర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ & కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 /వీ ఎ2 ప్లస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.71,250 నుంచి రూ.94,450 (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. రేసర్ లైట్ వీ2 విషయానికి వస్తే శక్తివంతమైన, వాటార్ రెసిస్టెంట్ మోటారుతో వస్తుంది. అలాగే లిథియం-అయాన్ బ్యాటరీ మూడు-నాలుగు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఈ స్కూటర్ 75 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ లైట్లు, పెద్ద బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఒడిస్సే రేసర్ లైట్ వీ2 ప్లస్ స్కూటర్ సౌకర్యవంతమైన, రేడియంట్ రెడ్, పాస్టెల్ పీచ్, సఫైర్ బ్లూ, మింట్ గ్రీన్, పెర్ల్ వైట్, మ్యాట్ బ్లాక్ & కాంబాట్ గ్రీన్ వంటి ఆకర్షణీయమైన అందుబాటులో ఉంటుంది. మిగిలిన ఫీచర్లు రేసర్ లైట్ వీ2 మాదిరిగానే ఉంటాయి.

ఓలా ఎస్1 ఎయిర్ ఈవీ స్కూటర్ ధర రూ. 1.07 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 151 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్ 5.5 సెకన్లలో 0 నుంచి 60 కి.మీ.ల వేగాన్ని అందుకుంటుంది. ఈ స్కూటర్ గరిష్ఠంగా గంటకు 90 కి.మీ.ల వేగంతో దూసుకుపోతుంది. ఫీచర్ల పరంగా ఈ స్కూటర్ ఏడు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ స్క్రీన్, మూవ్ ఓఎస్ 4.0, డిజిటల్ స్పీడోమీటర్‌తో పాటు నావిగేషన్, బ్లూటూత్, వైఫైలతో వస్తుంది. హీరో ఎలక్ట్రిక్ ఆప్టిమా సీఎక్స్ ఈవీ స్కూటర్ ధర రూ.1.06 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ స్కూటర్ 550 వాట్స్ బీఎల్‌డీసీ మోటారుతో శక్తిని పొందుతుంది. అలాగే ఈ స్కూటర్ 1.2 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని ఉత్పత్తి చేస్తుంది. 52.2వీ, 30 ఏహెచ్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4-5 గంటలు పడుతుంది. ఈ స్కూటర్ సింగిల్, డబుల్ బ్యాటరీ వేరియంట్లలో అందిస్తుంది. డబుల్ బ్యాటరీ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 140 కి.మీ.లు ప్రయాణించగలదు, గంటకు 45 కి.మీ.ల గరిష్ట వేగాన్ని అందుకోగలదు.

# భక్తుల కల్పతరువు నారసింహుడు

తొలిఅడుగు :ఫాల్గుణ శుద్ధ ద్వాదశిని నృసింహ ద్వాదశి అంటారు. నరసింహ ద్వాదశిగా ప్రసిద్ధి చెందిన గోవింద ద్వాదశి హెూలీకి ముందు ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్ష ద్వాదశి తిథి నాడు వస్తుంది. భారత దేశంలోని అనేక వైష్ణవాలయాల్లో ఈ రోజున విశేషంగా ఉత్సవాలు జరుపు తారు. ఫాల్గుణ మాసంలో వచ్చే నృసింహ ద్వాదశి వైష్ణవ ఆలయా లను సందర్శించడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయని సాంప్రదాయ ఆచరణాసక్తుల విశ్వాసం. భగవంతుని అవతారాలలో అత్యద్భుత అవతారంగా చెప్పగలిగే అవతారం నారసింహావ తారం. సగం మనిషి సగం మృగం ఆకారంలో రూపు దాల్చడం నరసింహావతార ప్రత్యేకం. దుష్ట శిక్షణ శిక్ష రక్షణ సర్వాంత ర్యామిత్వం, భక్తుని మాటను నిజం చేయడం... నమ్మిన బంటును శాప విముక్తుని గావించడం, ఎన్ని నియంత్రణలు, వరాలున్నా వాటిని అధిగమించి భక్తుడు లేక వైరి కోరుకున్న విధంగానే శత్రు వధ చేయడం, సూక్ష్మం నుండి స్థూల రూపాన్ని ఏదైనా ధరించడం నరసింహావతారంలో విశిష్టతలు. శ్రీహరి (మనిషి జంతువు కాని) నరసింహ రూపంలో, పగలూ రాత్రిగాని సంధ్యా సమయాన, ఇంటా బయటా గాని గుమ్మంలో, భూమ్యాకాశాలు కాని తన తొడపై, హిరణ్య కశిపుని సంహరించాడు. ప్రహ్లాదుని మాటను యధార్థం చేసి, బ్రహ్మవరాన్ని గౌరవించి, తన అవతార తత్వాన్ని చాటాడు మహా విష్ణువు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కదిరి, అహెూబిలం, యాదగిరి గుట్ట, సింహాచలం, మంగళగిరి, ధర్మపురి, జగ్గయ్యపేట, పాలెం, సింగరాయ కొండ, పెంచల కోన, చీర్యాల తదితరాలే గాక కర్నాటకలో మేల్కొటె, ఉడుపి, సావన దుర్గ, దేవరాయన దుర్గ తదితర నృసింహాలయాలు ప్రఖ్యాతాలు. భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువులు. నృసింహ ద్వాదశి పవిత్ర దినాన గంగా, సరస్వతి, యమునా, గోదావరి వంటి పవిత్ర నదులలో స్నానాలు ఆచరిస్తారు. సూర్యోదయానికి ముందే లేచి నదుల్లో స్నానాలు చేస్తారు. నదులు అందుబాటులో లేనివారు సరస్సులోనైనా, నదుల దగ్గర కూడా స్నానాలు చేయవచ్చు. అలా చేస్తున్నప్పుడు గంగా దేవి, విష్ణువులను స్మరించుకోవాలి. ఈ రోజు భక్తులు గోవింద ద్వాదశి వ్రతం ఆచరిస్తారు. ఉపవాసాలు కూడా పాటిస్తారు. ఈ రోజున భక్తులు సాయంత్రం విష్ణు దేవాలయాలను సందర్శించి పూజల్లో, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ రోజున విష్ణు నామ స్మరణ, శ్రీ నరసింహ కవచం పఠించడం విశేష ఫలితాలనిస్తుంది. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన నరసింహస్వామిని ఈ రోజున పూజించే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ద్వాదశి నాటి గంగాస్నానం పాపాలను నశింపజేస్తుందని పురాణ వచనం. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం, మహిళలు సీతామాత పూజ, విష్ణుపూజ చేయడం వలన సకల సంపదలు చేకూరుతాయి. నృసింహ ద్వాదశి వ్రతమాచరించే భక్తులకు స్వామివారు ధైర్యం, నమ్మకం, భద్రత కల్పిస్తారని విశ్వసిస్తారు. నరసింహస్వామి సంబంధిత శ్లోకాలు రోజంతా చదువుకుంటూ ధ్యానం చేస్తే విశేషంగా లబ్ది పొందుతారు. వ్రతం చేసుకునే వారు వేకువ ఝామునే నిద్రలేవాలి. పారే నదిలో కానీ చెరువులో లేదా బావి వద్ద శిరస్నానం చేయాలి.. ఇలా చేస్తే దేహంశుద్ధి అవడమే కాకుండా పూజపై మనసు లగ్నమవుతుందని పెద్దలు చెబుతారు. నరసింహస్వామి దేవాలయంలో కానీ, ఇంటివద్ద స్వామి వారి పటం పెట్టుకొని వివిధ రకాల పూలు, పండ్లు ఉంచి నరసింహస్వామి శ్లోకాలను భక్తి శ్రద్ధలతో చదువుతూ పూజ చేయాలి. స్వామివారిని తులసిమాలతో అలంకరించి, వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించాలి. నరసింహ గాయత్రిని కానీ, శ్రీలక్ష్మి నరసింహ కరావలంబ స్తోత్రం, నరసింహ అష్టోత్తరం, నరసింహ సహస్ర నామాలను గానీ పఠిస్తే చాలామంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి.

ఉగ్రం వీరం మహావిష్ణుం/ జ్వలంతం సర్వతోముఖం/ నృసింహం భీషణం భద్రం/ మృత్యుమృత్యుం నమామ్యహం

ఉగ్రం అంటే... నృసింహుడు ఉగ్రమూర్తి. నరసింహుని హుంకారాన్ని విన్నంత మాత్రంలోనే అంతర్గత, బహిర్గత శత్రునాశనం జరుగుతుంది. వీరం అంటే.. సకల కార్యకారణాలకు మూలంగా వున్న శక్తినే వీరం అంటారు. నరసిం హుడు వీరమూర్తి. కనుక సకల కార్యకారణ స్వరూపుడు ఆయనే. మహావిష్ణుం అంటే... అన్ని లోకాల్లో అంతటా వుండే నరసింహ తత్వానికి ఈ నామం ప్రతీక. సకల జీవరాశులన్నిటిలోనూ తానే వ్యక్తంగానూ, అవ్యక్తంగానూ పరమాత్మ భాసిస్తాడు. జ్వలంతం అంటే... సకల లోకాల్లో, సర్వాత్మల్లో తన తేజస్సును ప్రకాశింపజేయడం ద్వారా వాటి ప్రకాశానికి కారణమైన తత్త్వమే జ్వలంత శబ్దానికి అర్థం. సర్వతోముఖం అంటే... ఇంద్రియ సహాయం లేకుండా సకల విశ్వాన్ని చూడగల పరమాత్మ తత్త్వమే సర్వతోముఖత్వం. నృసింహం అంటే.. సకల జీవుల్లో సింహం చాలా శ్రేష్ఠమైనది. అందుకనే పరమాత్మ లోకాలను ఉద్ధరించ డానికి శ్రేష్టమైన సింహాకృతి ప్రధానంగా నరసింహుడుగా ఆవిర్భవించాడు. భీషణం అంటే... నరసింహుని శాసనశక్తి ప్రతీక భీషణత్వం. అత్యంత భయంకరమైన రూపం ఇది. భద్రం అంటే.. భయాన్ని కలిగించే భీషణుడైన పరమాత్మే ఆ భయాన్ని పోగొట్టి అభయాన్ని కూడా ఇస్తాడు. ఇదే భద్రత్వం. మృత్యుమృత్యుం అంటే.. స్మరణ మాత్రం చేత అప మృత్యువును దూరం చేసేవాడు. మృత్యువుకే మృత్యువైన వాడు నరసింహుడు మాత్రమే. మృత్యువును కలిగించేదీ, మృత్యువును తొలగించేది కూడా ఆ స్వామి అనుగ్రహమే. ఓం నమో నృసింహాయ నమః అని 108 సార్లు స్వామి వారిని ధ్యానిం చినా విశేష ఫలితం లభిస్తుంది. అలాగే ఈ రోజున నరసింహ – స్వామి వారి దేవాలయాలను దర్శిస్తే వారి కృపకు పాత్రులవుతారు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్

తొలిఅడుగు : వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్య శాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమిం గ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్. వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగు తోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహు మతిని పొందారు. సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్ర వేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజై ములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హెూవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు. స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొన సాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్స లు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మ జీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధా నంతరం బ్యాక్టీరియాపై పరిశోధన లు చేయసాగారు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొర పాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించా యి. అంటే ఆ బూజులో సూక్ష్మ జీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసు కున్నారు. దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధ నలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్ట గా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్స రాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది. ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు: ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్న ప్పుడు, ప్రపంచం లోని మొట్ట మొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవా త్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటు న్నాను. 1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది. రికార్డుల ప్రకారం, 1943 మొదటి ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నా యి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలగిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923 ), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928 ) ' ముఖ్యమైనవి. 1945లో వైద్య శాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హెూవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్ర వేత్తలకు కూడా ఇచ్చారు.

# సంపాదకీయం

పాత్రలలో మాధవపెద్ది
స్వరం పరకాయ ప్రవేశం

“వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హొహ్హొ నాకే ముందు” అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు’ అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు’ అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే’ అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి’ దేవా అంటూ తత్వాన్ని బోధించినా, భలేచాన్సులే’ అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్’ అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహాళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి. 75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందరో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన ‘వివాహ భోజనంబు’ పాట ‘సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్’గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు .ఆయన 78 సంవత్సరాల వయసు లో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ‘ మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ‘ నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

# పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం,




తొలిఅడుగు : పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి. పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. ముఖ్యంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతుంటాయి.. అందుకే.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. తాజాగా గోల్డ్, సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. సోమవారం (10 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 80,390, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ. 87,700 గా ఉంది. వెండి కిలో ధర రూ. 99,000 గా ఉంది. కాగా.. బంగారం 10 గ్రాములపై రూ. 10, వెండి కిలోపై రూ. 100 మేర ధర తగ్గింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,540, 24 క్యారెట్ల ధర రూ. 87,850 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యారెట్ల రేటు రూ. 87,700 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 80,390, 24 క్యారెట్ల ధర రూ. 87,700 గా ఉంది.

# స్టార్టప్స్‌లో వేగుచుక్క ‘స్విగ్గీ’



తొలిఅడుగు : ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ. 1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ ‘స్విగ్గీ’ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే. ఆలోచనను వ్యాపారంగా మార్చిన శ్రీహర్ష మాజేటి.. రూ. 1,400 కోట్ల ఆస్తులు ఒక ఆలోచన జీవితాలనే మార్చివేస్తుంది. ఇంకా ఎందరికో దిక్సూచిలా పని చేస్తుంది. ఫుడ్ డెలివరీ యాప్ ‘స్విగ్గీ’ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ మాజేటి శ్రీహర్ష ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ‘స్విగ్గీ’తో దేశ ఫుడ్ డెలివరీ బిజినెస్ స్వరూపాన్నే మార్చివేసి రూ. 1,400 కోట్ల అధిపతిగా ఎదిగిన తెలుగు బిడ్డ మాజేటి శ్రీహర్ష విశేషాలు. మాజేటి శ్రీహర్ష, భారత ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ ‘స్విగ్గీ’ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ. మన దేశ అంకుర సంస్థ(స్టార్టప)ల్లో స్విగ్గీలా సూపర్ డూపర్ హిట్టయిన స్టార్టప్ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఈ యాప్ మన దేశ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఫుడ్ బిజినెస్ స్వరూప, స్వభావాల్నే మార్చివేసింది. చేతిలో మొబైల్. అందులో స్విగ్గీ యాప్ ఉంటే చాలు. మనకు ఇష్టమైన ఏ రెస్టారెంట్ నుంచైనా పసందైన ఆహారాన్ని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి నిమిషాల్లో ఆస్వాదించవచ్చు. మన దేశ ఫుడ్ బిజినెస్ స్వరూపాన్ని ఇంతగా మార్చివేసిన మాజేటి శ్రీహర్ష జీవితం ఎందరో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చక్కటి ప్రేరణ. విజయవాడలో పుట్టి పెరిగిన శ్రీహర్ష ఉన్నత మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు. తల్లి డాక్టర్. తండ్రికి విజయవాడలో చిన్న రెస్టారెంట్ ఉండేది. శ్రీహర్ష ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి అదే ప్రేరణ అనుకోవచ్చు. తండ్రి వ్యాపార మెళకువలు, తల్లి క్రమ శిక్షణ శ్రీహర్ష ఉన్నతికి పునాదుల్లా పని చేశాయి. ఎంతో మంది ప్రముఖులను తీర్చిదిద్దిన రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్‌లో ఆయన తన ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఇంజనీరింగ్‌తోనే ఆగక ఫిజిక్స్‌లోనూ పీజీ పూర్తి చేశారు. అంతటితోనూ ఆగకుండా చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ కోర్సు లెవల్ 2 కూడా పూర్తి చేశారు. తర్వాత కోల్‌కతా ఐఐఎం నుంచి పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. ఈ కోర్సులన్నీ శ్రీహర్షలో దాగి ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తకు సానపట్టాయి.





# వెండి గ్లాసులో నీళ్లు తాగడం అంత మంచిదా..

తొలిఅడుగు: మనం లోతుగా చూడాలేకానీ ఆయుర్వేదంలో ఎన్నో వ్యాధులకు సింపుల్ పరిష్కారాలున్నాయి. అలాంటిదే ఒకటి వెండి పాత్రల్లో ఆహార పానీయాలు తీసుకోవడం. ఇప్పుడంటే వెండి ధరలు కొండెక్కి కూర్చున్నాయి క్షానీ, ఒకప్పుడు చాలా మంది ఇళ్లలో వెండి పాత్రలు ఉండేవి. భోజనానికి కూడా వీటినే ఉపయోగించేవారు. వీటిని వాడటం వల్ల ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ఎన్నో జీవనశైలి వ్యాధుల నుంచి బయట పడవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. ఆహారాన్ని వడ్డించే కళ ఎన్నో విషయాలను ప్రతిబింబిస్తుంది. నిజానికి, భారతదేశంలో, వేడుకలు, పండుగల గొప్పతనమంతా ఆహారాన్ని వండటం, వడ్డించే విధానంలోనే చూడవచ్చు. భారతీయ సంప్రదాయాల్లో ముఖ్యంగా పుట్టిన నాటి నుంచి జరిగే అనేక శుభకార్యాల్లో వెండి, బంగారం, రాగి, ఇత్తడి వంటి లోహాలను ఉపయోగిస్తుంటారు. పుట్టిన పిల్లలకు వెండితో తయారు చేసిన చెంచాలు, పాత్రల్లో మొదటి భోజనం తినిపిస్తుంటారు. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వెండి పాత్రలో తినడం ఆరోగ్యకరమైనదని పెద్దలు చెప్తుంటారు. వెండి పాత్రలో తినడం వల్ల జీవక్రియ బాగా పెరుగుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. అంతేకాకుండా, వెండి పాత్రలలో తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారిస్తుందని నిరూపించబడింది. వెండి దాని లోహ స్వభావం పరంగా చల్లగా ఉన్నప్పటికీ, వ్యాధులతో పోరాడటానికి సహాయపడే ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. నిజానికి, వెండి గ్లాసులో నీరు త్రాగడం వల్ల పిల్లలను కాలానుగుణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుందని గమనించబడింది. వెండి పాత్రలలో ఖనిజాలు ఉండటం నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఏ రకమైన కల్తీ పదార్థాలతోనైనా పోరాడుతుంది. అందువల్ల, వెండి పాత్రలలో నీరు త్రాగడం ఎల్లప్పుడూ మంచిది. వెండి సారాల్ని అనేక ఆయుర్వేద ఔషధాలలో క్రియాశీల పదార్థంగా ఉపయోగిస్తున్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా, వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి వెండి పాత్రల్లో తినిపించడం ఉత్తమ మార్గం. ఆయుర్వేదం ప్రకారం, శరీరం అనేది మూడు దోషాల యొక్క ప్రత్యేకమైన కలయిక. కఫం, పిత్తం మరియు కఫం. వెండి గ్లాసుల్లో నీళ్లు తాగడం వల్ల అదనపు పిత్తం చల్లబడి సమతుల్యం అవుతుందని చెబుతారు.



పేగు ఆరోగ్యానికి అంతరాయం కలిగించే హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడం, విషపదార్థాలను బయటకు పంపడం మరియు మొత్తం జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి మరియు ఫ్రీ రాడికల్ నష్టం నుండి కాపాడుతుంది. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెండికి సహజంగా చల్లబరిచే లక్షణాలు ఉండటం వల్ల శరీరంలోని అదనపు వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో, వెండి కప్పు నుండి నీరు త్రాగడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. వెండికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని చెబుతారు.

# మీరు ఆరోగ్యంగా ఉండాలా..?

తొలిఅడుగు : ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా జీర్ణక్రియ బాగా పని చేయాలంటే, కడుపుకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలి. మంచి బ్యాక్టీరియాలను పెంచే ఆహారాలు, ప్రొబయోటిక్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. శరీరానికి మేలు చేసే ఆహారం తింటే కేవలం శక్తినే కాకుండా కడుపు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. మన కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరంలోని హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి, జీర్ణక్రియ బాగా పనిచేస్తుంది, శరీరంలో అనవసరమైన కొవ్వు తగ్గుతుంది. కడుపులో మంచి బ్యాక్టీరియా పెరుగుదల కోసం కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను మన రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవాలి. ఆకుకూరలు, అల్లం కలిపి స్మూతీగా తీసుకుంటే ఇది శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం సహజసిద్ధమైన ఔషధ గుణాలు కలిగి ఉండటంతో జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటుంది. ఆకుకూరల్లో ఉండే పోషకాలు కడుపులో మంచి బ్యాక్టీరియాల పెరుగుదలకు సహాయపడతాయి. ఓట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో పీచు ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఓట్స్‌లో అవిసె గింజలు, బెర్రీలు కలిపి తింటే కడుపు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషతత్వాలను బయటకు పంపించడంలో సహాయపడతాయి. అరటిపండులో ఉండే సహజ పీచు జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. దీనికి బాదం వెన్న, దాల్చిన చెక్క కలిపి తింటే శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు అందుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. పెరుగు మంచి ప్రొబయోటిక్ ఆహారం. ఇందులో సహజసిద్ధమైన బ్యాక్టీరియా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మంచి బ్యాక్టీరియాలను పెంచేలా సహాయపడుతుంది. రోజూ కొంత పెరుగు తీసుకుంటే కడుపు సమస్యలు తగ్గుతాయి. గుడ్లు ప్రోటీన్ లో పుష్కలంగా ఉంటాయి. కిమ్చి లేదా ఉప్పుకొట్టిన క్యాబేజీ లాంటి పులిసిన పదార్థాలతో కలిపి తింటే, కడుపు ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఇవి జీర్ణవ్యవస్థను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. అవకాడో టోస్ట్‌ను పులిసిన పదార్థాలతో కలిపి తింటే శరీరానికి మేలు కలుగుతుంది. అవకాడోలో ఉండే మంచి కొవ్వులు శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. చియా విత్తనాలు అధిక పీచు కలిగిన ఆహారం. ఇవి జీర్ణవ్యవస్థకు మేలు చేయడంతో పాటు కడుపులో మంచి బ్యాక్టీరియాల పెరుగుదలకు సహాయపడతాయి. రోజూ చియా విత్తనాలు తీసుకుంటే కడుపు సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారం తినడం తప్పనిసరి. కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు, శరీరాన్ని శక్తివంతంగా ఉంచేందుకు సహాయపడతాయి.



# షుగర్ కంట్రోల్ చేసే ఇడ్లీలు..



తొలిఅడుగు : ఎలాంటి వారికైనా టేస్టీగా ఉంటూనే ఈజీగా డైజెస్ట్ అయ్యే ఫుడ్ ఏదైనా ఉందా అంటే అది ఇడ్లీనే. ఇందులో పోషకాలతో పాటుగా ఆవిరి మీద చేయడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అయితే దీనికి మరిన్ని పోషక విలువను యాడ్ చేస్తూ ఇడ్లీ రుచిని రెట్టింపు చేసుకునే మార్గం ఒకటుంది. ఈ సారి రొటీన్ గా ఇడ్లీలు చేసే బదులు మీ ఇంట్లో వాళ్లకి ఈ స్పెషల్ రెసిపీని చేసి పెట్టండి. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్న వారైనా వీటిని ఈజీగా లాగించేయొచ్చు. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ రోజుల్లో జబ్బులకు భయపడి ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం వైపే మొగ్గు చూపుతున్నారు. అందులో ముఖ్యంగా చిరుధాన్యాలతో చేసే ఫుడ్స్ కు అటు హోటల్స్ తో పాటు ఇళ్లలోనూ మంచి డిమండే ఉంటోంది. అందులో జొన్నలతో చేసే ఇడ్లీ కూడా ఒకటి. రొటీన్ గా ఎప్పుడూ చేసుకునేవే కాకుండా ఇలా కొత్తగా ఓసారి ట్రై చేసి చూడండి. ఇప్పటికే వివిధ రకాల జీవనశైలి వ్యాధులతో బాధపడుతున్న వారికి డయాబెటిస్, అధిక బరువు తగ్గించుకోవాలనుకునే వారికి ఈ జొన్న ఇడ్లీలు బెస్ట్ ఆప్షన్. ఇవి ఆరోగ్యంతో పాటు రుచిలోనూ అద్భుతంగా ఉంటాయి. మరి ఈ రెసిపీని ఎలా ప్రిపేర్ చేసుకోవాలో మీరే చూడండి..

జొన్న ఇడ్లీ రెసిపీకి కావలసిన పదార్థాలు: జొన్న రవ్వ – మూడు కప్పులు, మినప్పప్పు – ఒక కప్పు, నీరు – సరిపడినన్ని, ఉప్పు – రుచికి సరిపడా జొన్న ఇడ్లీ రెసిపీ

తయారీ విధానం.. 1. మినప్పప్పును శుభ్రంగా కడిగి 6 గంటల పాటు నానబెట్టుకోవాలి. ఇడ్లీ రవ్వకు బదులుగా జొన్న రవ్వను తీసుకోవాలి. దీన్ని కూడా కడిగి ఒక ఆరు గంటల పాటు నాననివ్వాలి. 2. మినప్పప్పును మిక్సీ జార్లో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. 3. ఆ పిండిని జొన్న రవ్వలో వేసి బాగా కలపాలి. 4. జొన్న రవ్వ, మినప పిండిని బాగా కలిపి రాత్రంతా వదిలేయాలి. 5. ఇది పులిసి ఇడ్లీలు చక్కగా వస్తాయి. 6. ఉదయం లేచాక ఈ పిండిలో ఉప్పు కలుపుకోవాలి. 7. ఇప్పుడు ఇడ్లీ కుక్కర్లో జొన్న ఇడ్లీలను పెట్టుకోవాలి. 8. పావుగంటలో జొన్న ఇడ్లీలు రెడీ అయిపోతాయి. 9. వీటిని కాంబినేషన్ గా పల్లీ, కొబ్బరి, టొమాటోలతో చేసిన చట్నీలను వాడుకోవచ్చు.

జొన్నలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలివే.. తప్పకుండా తినాల్సిన చిరుధాన్యాలలో జొన్నలు ఒకటి. ఇవి తక్కువ గ్లైసెమిక్‌ని కలిగి ఉంటాయి. మధుమేహం కలిగి ఉన్నవారు తమ శరీరంలో ఉన్న చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయాలనుకుంటే జొన్నలు బెస్ట్ ఆప్షన్. జొన్నలను భోజనంలో చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్‌లో వచ్చే స్పైక్‌లు, క్రాష్‌లను నివారించవచ్చు. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.జొన్నలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్ ఉన్న ఆహారాన్ని తినడం వల్ల రోజంతా మనుషులు చురుగ్గా ఉంటారు.

# సూపర్ కలయికకు పూరి ప్రయత్నాలు



తొలిఅడుగు దర్శకుడు పూరి జగన్నాథ్ రెండు వరస డిజాస్టర్ల తర్వాత కంబ్యాక్ కోసం పోరాడాల్సిన పరిస్థితి తలెత్తింది. లైగర్, డబుల్ ఇస్మార్ట్ రెండూ మాములు దెబ్బ కొట్టలేదు. ఫ్లాపులు ఎవరికైనా సహజమే కానీ వీలైనంత త్వరగా రేసులోకి రావడం చాలా కీలకం. ప్రస్తుతం పూరి అలాంటి ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. కొద్దిరోజుల క్రితం అఖిల్ కోసం ఒక కథ తయారు చేసుకుని వినిపించినట్టు టాక్ వచ్చింది కానీ వాస్తవానికి ఆయన నాగార్జునను కలిశారట. ప్రస్తుతం కుబేర, కూలిలో స్పెషల్ క్యామియోలు తప్ప నాగ్ సోలో హీరోగా ఇచ్చిన కమిట్ మెంట్లు లేవు. సబ్జెక్టులు వింటున్నారు కానీ గ్రీన్ సిగ్నల్స్ ఇవ్వడం లేదు.నాగార్జున, పూరి జగన్నాథ్ కాంబోలో రెండు సినిమాలొచ్చాయి. శివమణి సూపర్ హిట్ గా నిలిచి అభిమానులకు ఫుల్ మీల్స్ పంచింది. ఆ నమ్మకంతోనే నాగ్ తన స్వంత బ్యానర్ లో పూరితో సూపర్ తీయించారు. ధూమ్ స్ఫూర్తితో తీసిన ఈ హీస్ట్ థ్రిల్లర్ అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. అయితే పాటలు, అనుష్క పరిచయం, స్టైలిష్ మేకింగ్ మరీ బ్యాడ్ ఫిలిం కాకుండా కాపాడాయి. తర్వాత ఈ కలయిక మళ్ళీ రిపీట్ కాలేదు. ఇదంతా 2005 నాటి ముచ్చట. ఇరవై సంవత్సరాలు గడిచిపోయాయి. మరి రెండు దశాబ్దాల తర్వాత తమ కాంబోకు నాగార్జున ఓకే చెబుతారా లేదానేది ప్రస్తుతానికి సస్పెన్స్. ఇదంతా గాసిప్ దశలోనే ఉంది కాబట్టి నిర్ధారణగా చెప్పలేం కానీ సరైన కంటెంట్ కుదిరితే మాత్రం నాగ్ పూరి కలయిక నుంచి మరో యాక్షన్ మూవీని ఆశించవచ్చు. నా సామిరంగా తర్వాత నాగార్జున నెమ్మదించారు. ఒక తమిళ దర్శకుడు చెప్పిన ప్యాన్ ఇండియా మూవీకి ఓకే చెప్పి ప్రీ ప్రొడక్షన్ చివరి దశలో పెండింగ్ ఉంచేశారు.

# హింసకి వ్యతిరేకంగా తీసిన సినిమా



తొలిఅడుగుమల్లేశం, 8 ఏ.ఎం, మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23'తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్‌లను ప్రారంభించిన మేకర్స్ టీజర్‌ని లాంచ్ చేశారు. 1991 సుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం, 1997 జూబ్లీహిల్స్ కార్ బాంబు పేలుడు.. ఈ మూడు సామూహిక హత్యల నేపథ్యంలో 23 టీజర్ ఆద్యంతం అద్భుతంగా కొనసాగింది. రాజ్ ఆర్ నైపుణ్యం, అతని రచన, దర్శకత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఈవెంట్ లో దర్శకుడు రాజ్ రాచకొండ మాట్లాడుతూ "23 సినిమాకి మంచి నటులు దొరికారు. ఈ సినిమా హ్యూమన్ రైట్స్ వైపు వుంటుంది. న్యాయం దొరకని వారి తరపున వుంటుంది. తప్పుని తప్పని తెలుసుకోవడం ఈ సినిమా ఉద్దేశం. హింసకి వ్యతిరేకంగా తీసిన సినిమా ఇది"అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, తాగుబోతు రమేష్, బీనా, తేజ పాల్గొన్నారు.

# మెగాస్టార్ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్న హాట్ బ్యూటీ..

తొలిఅడుగు మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. చిరంజీవి చివరిగా నటించిన భోళాశంకర్ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. మెహారమేష్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో ఇప్పుడు అభిమానులంతా విశ్వంభర సినిమా గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. మరో హీరోయిన్ ఆషికా రంగనాథ్ సైతం కనిపించనుందని అంటున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ఆకట్టుకుంటున్నాయి. అయితే ఇప్పుడు చిరు కొత్త సినిమా గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు.

ఇప్పటికే బింబిసార సినిమాతో వశిష్ఠ మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఇప్పుడు మరోసారి సోషియో ఫాంటసీ కథతో చిరంజీవి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా కోసం మెగా అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. కాగా ఈ సినిమాలో చాలా మంది హీరోయిన్స్ కనిపించనున్నారని తెలుస్తుంది. అలాగే ఓ అందాల భామ మెగాస్టార్ చిరంజీవి సినిమాతో రీ ఎంట్రీ ఇవ్వనుంది. చేసింది కొన్ని సినిమాలే అయినా తన అందంతో నటనతో ఆకట్టుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?

మెగాస్టార్ చిరంజీవి సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్న బ్యూటీ ఎవరో కాదు ప్రేమకావాలి సినిమాతో పరిచయమైన ఇషా చావ్లా. ఆదిసాయి కుమార్ హీరోగా నటించిన ప్రేమకావాలి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది అందాల భామ ఇషా చావ్లా. తొలి సినిమాతోనే ఈ చిన్నది మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. అయితే ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. దాంతో తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో కనుమరుగైంది. చాలా కాలం పాటు సినిమాలకు బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు ఇప్పుడు మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది.



# అతడు మీద కర్చీఫులు వేస్తున్నారు



తొలిఅడుగు కొత్తవే కాదు మహేష్ బాబు పాత సినిమాలు కూడా డిస్ట్రిబ్యూటర్లకు బంగారు బాతులైపోతున్నాయి. మురారి, బిజినెస్ మెన్ తర్వాత అయిదు కోట్ల గ్రాస్ దాటిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు పరీక్షలు, ఎండలున్న అన్ సీజన్ లోనూ వసూళ్లు రాబట్టడం ట్రేడ్ ని నివ్వెరపరిచింది. ఛావా లాంటి పోటీని తట్టుకుని పదిహేనేళ్ల పాత చిత్రం జనాన్ని థియేటర్లకు రప్పించడం చిన్న విషయం కాదు. అందులోనూ నిన్న ఇండియా న్యూజిలాండ్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ఉన్నా సరే ఆడియన్స్ సీతమ్మ కోసం వెళ్లడం విచిత్రమే. అసలు విషయానికి వస్తే ఆగస్ట్ 9 ప్లాన్ చేసుకున్న అతడు కోసం ఇప్పటి నుంచే పోటీ ఏర్పడిందట. మహేష్ ఫిల్మోగ్రఫీలో అతడుది ప్రత్యేక స్థానం. థియేటర్ రిలీజ్ జరిగిన 2005లో ఇది ఎంత హిట్టయినా తాను భారీ స్థాయిలో లాభాలు కళ్లచూడలేదని నిర్మాత మురళీమోహన్ పలు సందర్భాల్లో చెప్పారు. తర్వాత శాటిలైట్ ప్రీమియర్ జరిగాక అత్యధిక సార్లు టెలికాస్ట్ చేసుకుని విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకున్న బ్లాక్ బస్టర్ గా లెక్కలేనంత ఆదాయం, పేరు తీసుకొచ్చింది. అప్పట్లో డివిడి అమ్మకాల్లోనూ అతడుదే రికార్డు. మణిశర్మ పాటలు, నాజర్ ఇంట్లో సెంటిమెంట్, సోను సూద్ పాత్ర, కోట విలనీ, త్రిష గ్లామర్, బ్రహ్మానందం కామెడీ ఇవన్నీ ఒకదాన్ని మించి మరొకటి పదే పదే మళ్ళీ చూసేలా ప్రేరేపించాయి. సో అతడుకి దక్కబోయే వెల్కమ్ మాములుగా ఉండబోదు. 4k పనులు ఆల్రెడీ మొదలైపోయాయి. సౌండ్ మిక్సింగ్ ప్రత్యేకంగా చేయిస్తున్నారని తెలిసింది. ఎస్ఎస్ఎంబి 29 రావడానికి ఇంకా చాలా టైం ఉంది కాబట్టి అతడుని కొత్త రిలీజ్ అన్న రేంజ్ లో సెలెబ్రేట్ చేసుకోవడానికి ఫ్యాన్స్ ప్లాన్ చేస్తున్నారట.

## టాస్‌పై గందరగోళం.. ఆశ్విన్ క్లారిటీ



తొలిఅడుగు:ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ దుబారు వేదికగా భారత్ - న్యూజిలాండ్ మధ్య ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు నెట్టింట టాస్‌పై గందరగోళం నెలకొంది. దీనిపై టీమిండియా మాజీ ఆటగాడు రవీచంద్ర ఆశ్విన్ క్లారిటీ ఇచ్చాడు. భారత్ మాత్రం ఫైనల్‌లో టాస్ గెలవాల్సిన అవసరం లేదన్నాడు. 'నా అభిప్రాయం ప్రకారం భారత్ ఈసారి కూడా టాస్ గెలవకుండా ఉంటేనే బాగుంటది.. కివీస్‌కే ఏది ఎంచుకోవాలో వాళ్ల ఇష్టం.. అప్పుడు భారత్‌ను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టేసే ఛాన్స్ లేకపోలేదు.. కానీ, భారత్ ఇప్పటి వరకు ఈ ట్రోఫీలో టాస్ ఓడిపోయినప్పుడు లక్ష్య ఛేదనకు దిగినా.. తొలుత బ్యాటింగ్ చేసినా గెలిచింది.. ఈసారి కూడా టీమిండియా విజయం సాధిస్తుంది..” అని పేర్కొన్నాడు. కాగా ఇప్పటి వరకు వరుసగా 14 వన్డేల్లో భారత్ టాస్ కోల్పోగా.. అందులో రోహిత్ శర్మ 11 సార్లు టాస్ ఓడిపోయిన విషయం తెలిసిందే.

# విరాట్ కోహ్లీ ఇకపై వన్డేలు ఆడడా?



తొలిఅడుగు , టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ గురించి వార్తలు వచ్చాయి. కోహ్లీ తన రిటైర్మెంట్ గురించి స్పందిస్తూ, తాను తన అనుభవాన్ని తరువాతి తరం ఆటగాళ్ళతో పంచుకుంటానని, జట్టును మెరుగైన స్థితిలో ఉంచడానికి ప్రయత్నిస్తానని తెలిపాడు. రోహిత్ శర్మ కూడా వన్డేల నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ న్యూజిలాండ్‌ను ఓడించి, మూడోసారి విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల రిటైర్మెంట్ గురించి చాలా చర్చ జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా ఇప్పటికే టీ20ల నుంచి రిటైర్ అయ్యారు. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచిన తర్వాత, ఈ ముగ్గురు ఆటగాళ్ళు వన్డేల నుంచి కూడా రిటైర్ కావొచ్చు అనే ఊహాగానాలు చెలరేగాయి. ఎందుకంటే, తదుపరి ప్రపంచ కప్ 2027 లో ఉంది. అప్పటికి వీరి ఏజ్ ఇంకా పెరుగుతుంది. అయితే, ఈ ముగ్గురు ఆటగాళ్లు రిటైర్ కాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచిన తర్వాత, విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆయన మాట్లాడుతూ.. నేను వీలైనంత తరచుగా ఈ ఆటగాళ్లతో సంభాషించడానికి ప్రయత్నిస్తాను. నా అనుభవాలను పంచుకుంటాను. నేను ఇన్ని సంవత్సరాలు ఎలా ఆడగలిగాను. జట్టును విడిచిపెట్టినప్పుడు, మెరుగైన స్థితిలో ఉంచేందుకు నేను ప్రయత్నిస్తాను. రిటైర్మెంట్ చేసే సమయానికి రాబోయే 8-10 సంవత్సరాలు జట్టును ముందుకు తీసుకెళ్లగల జట్టు మనకు ఉండాలి. శుభ్‌మాన్ గిల్‌తో సహా ఈ ఆటగాళ్లకు జట్టును చాలా దూరం తీసుకెళ్లే సామర్థ్యం ఉంది. ఈ ఆటగాళ్ళు ఇప్పటికే ఆ రకమైన బాధ్యతను తీసుకోవడం ప్రారంభించారు' అంటూ చెప్పుకొచ్చాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా వన్డేల నుంచి రిటైర్ కావడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. నేను ఈ ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని రోహిత్ తెలిపాడు. తాను ఇంకా వన్డే ఫార్మాట్‌లో ఆడుతూనే ఉంటానని రోహిత్ తన ప్రకటనతో స్పష్టం చేశాడు. హిట్‌మ్యాన్ ఈ ప్రకటనతో భారత అభిమానులు సంతోషించడం ఖాయం.

# పంత్‌ను ఓ ఆటాడుకున్న కోహ్లీ!



తొలిఅడుగు 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి భారత్ వరుసగా రెండో ×జజ టైటిల్‌ను సొంతం చేసుకుంది. మ్యాచ్ అనంతరం కోహ్లీ తన సరదా చేష్టలతో ట్రోఫీ వేడుకలో ప్రధాన ఆకర్షణగా మారాడు. భారత జట్టు రోహిత్ శర్మ సారథ్యంలో 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం సాధించింది. ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి, భారత క్రికెట్ జట్టు వరుసగా రెండో ×జజ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం రాత్రి దుబాయ్‌లో జరిగిన ఈ ఘన విజయం భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ పెద్దగా రాణించకపోయినప్పటికీ, మ్యాచ్ అనంతరం జరిగిన ట్రోఫీ వేడుకల్లో మాత్రం ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. ట్రోఫీ ప్రదానోత్సవం సందర్భంగా జట్టు సభ్యులంతా సంబరాల్లో మునిగితేలిన వేళ, కోహ్లీ షాంపైన్ బాటిల్ తీసుకుని యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పై స్ప్రే చేశాడు. అనుకోకుండా దొరికిపోయిన పంత్ ఆశ్చర్యానికి గురవుతుండగా, కోహ్లీ అతన్ని సరదాగా ఎగతాళి చేయడం స్టేడియంలో ఉన్నవారిని నవ్వులు పూయించింది. హర్షిత్ రాణా కూడా ఈ సరదా సమయంలో కోహ్లీకి తోడు వచ్చి మరింత మజాను తెచ్చాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్‌లో భారత జట్టు రోహిత్ శర్మ సారథ్యంలో న్యూజిలాండ్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ (76), శ్రేయస్ అయ్యర్ (48), కెఎల్ రాహుల్ (34 నాటౌట్) ముఖ్యపాత్ర పోషించారు. అక్షర్ పటేల్ (29) మరియు హార్దిక్ పాండ్యా (18) కూడా విలువైన పరుగులు చేశారు. ఈ విజయంతో భారత జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక టైటిళ్లను గెలిచిన జట్టుగా నిలిచింది. 2025 కిరీటంతో పాటు, 2013, 2002 ఎడిషన్లలో కూడా భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. గతంలో ఆస్ట్రేలియా 2006, 2009 సంవత్సరాల్లో రెండు సార్లు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఇక న్యూజిలాండ్ (2000), దక్షిణాఫ్రికా (1998), వెస్టిండీస్ (2004), పాకిస్తాన్ (2017) ఒక్కోసారి మాత్రమే ఈ ట్రోఫీని గెలుచుకున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలవడం ద్వారా భారత్ తన ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత, చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను కూడా మట్టికరిపించింది. టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తికరమైన పోరుగా భావించబడిన మ్యాచ్‌లో, భారత్ బ్లాక్ క్యాప్స్‌పై 44 పరుగుల తేడాతో గెలిచింది. సెమీ-ఫైనల్‌లో, ఆసీస్‌ను నాలుగు వికెట్ల తేడాతో

ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.

## ఆకట్టుకుంటున్న రోకో శాండ్ ఆర్ట్..



తొలిఅడుగు భారత్ ఆదివారం దుమ్మురేపింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజిలాండ్ ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. కాగా మ్యాచ్ తర్వాత సంబరాలు హైలైట్‌గా నిలిచాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ డ్యాన్స్ చేస్తున్న వీడియో సోషల్ మీడియా వైరల్ అవుతోంది. ట్రోఫీ కైవసం చేసుకున్న సంతోషంతో ఇద్దరు ప్లేయర్స్ డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేశారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకొని సంబరాల్లో మునిగిపోయింది యావత్ భారతదేశం. దుబాయ్‌లో న్యూజిల్యాండ్‌తో తలపడ్డ భారత జట్టు అద్భుత ఆటతీరుతో ట్రోఫీ గెలుచుకున్నారు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన రోహిత్ శర్మ విజయానికి బాటలు వేశాడు. ఒకానొక సమయంలో భారత జట్టు వరుసగా మూడు వికెట్లు కోల్పోయి తడబడింది. కానీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్ వికెట్‌ను కాపాడి సూపర్ భాగస్వామ్యం నెలకొల్పారు. అయ్యర్ 48 పరుగులు చేయగా, అక్షర్ కూడా 29 పరుగులు చేశాడు. చివర్లో రాహుల్ 33 బంతుల్లో 34 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించి భారత్‌ను గెలిపించి కప్పును అందించాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ పోరులో రోహిత్ సేన భారత్ కు అందించిన విజయం దేశం నలుమూలల తాకింది. క్రీడాభిమానులు ఆనందానికి హద్దులు లేకుండా చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి సామాన్యుడి దాకా భారత జట్టు సాధించిన అద్భుత విజయాన్ని ఆస్వాదించింది. అసాధారణ మ్యాచ్ లో ఛాంపియన్ గా నిలిచిన టీమిండియాకు మరో కప్పు సొంతమైన వేళ చిత్తూరు జిల్లాలో ఒక కళాకారుడు అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించాడు. కుప్పంకు చెందిన పురుషోత్తం టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కింగ్ కోహ్లీల స్నేహ బంధాన్ని సాండ్ ఆర్ట్ రూపంలో ఆవిష్కరించాడు. ఫైనల్లో న్యూజిలాండ్ పై ఆల్ రౌండ్ షో చేసిన టీమిండియా ఆటగాళ్లు మైదానంలో భలేగా సంబరాలు జరుపుకోగా అదే జోష్ అంతటా కనిపించింది. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్, స్టార్ బ్యాటర్ కోహ్లీలు రోకోగా అదిరిపోయే ఆట తీరును ప్రదర్శించి గెలిచాక స్టంప్స్‌తో సరదాగా కోలాటం ఆడారు. ఇద్దరి స్నేహబంధంలో దాగి ఉన్న ఆనందం భారత క్రీడాభిమానుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్నేహం ఎంత గొప్పదో అని చాటి చెప్పే ప్రయత్నం చేసిన ఆర్టిస్ట్ పురుషోత్తం అభిమానులను ఆకట్టుకునే రోకో ఫ్రెండ్షిప్ చిత్రాన్ని చిత్రీకరించాడు. ఇద్దరు స్టార్ ఆటగాళ్ల చిత్రాలను సాండ్ ఆర్ట్ గా ఆవిష్కరించి రోహిత్, విరాట్ అభిమానులకు అంకితం చేశాడు. ఈ రోకో చిత్రం ఇప్పుడు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది.